# ధ్యాన జగత్

DHYANA JAGAT

నవ్యయుగ ధ్యాన - ఆధ్యాత్మిక మాసపత్రిక



## ధ్యాన అమెరికా



మినియాపోలిస్



ఏన్‌కరేజ్

ఆగస్ట్ 2016

రూ. 30/-

బ్రహ్మర్షి పత్రీజీ - ఇండియానా పోలిస్ నగరం - అమెరికా దేశం

# " శ్రీ గురుపౌర్ణమి - జూలై 19వ తేదీ "

ఈ రోజు గురు పౌర్ణమి !

ఆదిగురువు శ్రీ వేదవ్యాసుల వారికి అంకితమైన రోజు !!

ఈ రోజు జీవితంలో మనకు తారసపడిన గురువులందరికీ

కృతజ్ఞతలు తెలియజేసుకునే రోజు !

మన ఆత్మపరిణామానికి తోడ్పడిన వాళ్ళందరినీ ఆర్తితో స్మరించుకునే రోజు!

ప్రథమ గురువులు అయిన తల్లీ, తండ్రీ మొదలుకుని

కుటుంబంలోని ఇతర సభ్యులనూ

పాఠశాలలో చదువులు నేర్పిన ఉపాధ్యాయులనూ

కాలేజీలో .. యూనివర్సిటీలో కలిసిన మార్గదర్శకులనూ

స్ఫూర్తిదాయకులైన సహ విద్యార్థులనూ, స్నేహితులనూ

ఆటలూ/ పాటలూ/ కళలూ నేర్చుకోవడంలో తోడుగా నిలిచిన గురువులనూ

పాత తరం పెద్దలనూ .. ఆధ్యాత్మిక శాస్త్రజ్ఞులనూ

మరి అన్నింటినీ మించి మన స్వీయ ఆత్మనూ

మన స్వీయ ఆత్మను మనకు ఎరుక పరచే మన " శ్వాస గురువు " నూ

కంటికి కనిపించే .. మరి కంటికి కనిపించని .. " సహాయ పరంపర " అంతటినీ

పేరు పేరునా గుర్తు చేసుకుని ..

వారికి కృతజ్ఞతలు తెలుపుకునే విశిష్టమైన రోజు!!



